షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక




సంపుటి : 1 సంచిక : 233 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 24 జులై 2024 పేజీలు 8 : వెల 3/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 233 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 24 july 2024 PAGES : 8 PRICE : 3/-

# మహిళలకు పెద్దపీట

- మొత్తం ఆదాయాన్ని రూ.32.07 లక్షల కోట్లు
- దానిలో పన్ను ఆదాయాన్ని రూ.28.83 లక్షల కోట్లు
- అప్పులు, పన్నేతర ఆదాయాలు రూ.16 లక్షల కోట్లు
- యథాతథంగా క్యాపిటల్ ఎక్స్ పెండీచర్
- తగ్గిన క్యాన్సర్ మందులు, మొబైల్ ఫోన్లు, ఛార్జర్లు, బంగారం, వెండి ధరలు
- ప్లాస్టిక్ ఐటమ్‌లు, పవీసీ ఫ్లెక్స్ బ్యానర్లు, సోలార్ గ్లాస్, టిన్డ్ కాపర్ ధరలు పెరుగుదల



**రూ.48.21 లక్షల కోట్లతో కేంద్ర బడ్జెట్**



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో కేంద్రం మహిళలకు, బాలికలకు పెద్దపీట వేసింది. వీరికి లబ్ధి చేకూరేలా ఏకంగా రూ. 3 లక్షల కోట్లు కేటాయిస్తున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. వర్క్‌ఫోర్స్‌లో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేందుకు, వర్కింగ్ మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం హాస్టళ్లను ఏర్పాటు చేయనుందని మంత్రి తెలిపారు.

కేంద్రం ప్రవేశపెట్టిన కొత్త బడ్జెట్ కారణంగా దేశంలో బంగారం, వెండి ధరలు తగ్గనున్నాయి. అలాగే స్మార్ట్ ఫోన్‌ల ధరలు కూడా తగ్గే జాబితాలో ఉన్నాయి. సెల్‌ఫోన్లపై 15 శాతం కస్టమ్ డ్యూటీ తగ్గిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలాగే లెదర్ ఉత్పత్తులపై పన్ను శాతం తగ్గించనున్నారు. వీటితో పాటు మూడు క్యాన్సర్ మందులపై జీఎస్టీ తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఎక్స్‌రే మిషన్లపై జీఎస్టీ తగ్గించనున్నారు. ఇక 25 రకాల కీలక ఖనిజాలపై కస్టమ్ డ్యూటీతో పాటు, సోలార్ ఉత్పత్తులపై కస్టమ్ డ్యూటీ తగ్గించనున్నారు. ఈ ఏడాది మొత్తం రూ.32.07 లక్షల కోట్లతో కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టింది.

- లో

## మల్లాపూర్ సూర్య నగర్‌లో జోరుగా అక్రమ నిర్మాణాలు

### పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు

**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి జులై 24**



మల్లాపూర్ సూర్య నగర్ లో యదేచ్చగా జోరుగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. అనుమతులు ఒకలా ఉంటే వీరి కట్టడాలు మరోలా ఉంటాయి. ఇదంతా తెలిసినా టౌన్ ప్లానింగ్ అధికారులు మాకు ఏమీ తెలియదు అన్నట్టు మాకు సంబంధం లేదన్నట్టు వ్యవహరిస్తుంటారు. ఎందుకంటే ఈ అధికారులు మామూళ్ళు గట్టిగానే దండుకుంటున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి అధికారులు బడా బాబులు ఇచ్చే ముడుపులు తీసుకుంటూ వారి అక్రమ నిర్మాణాల వద్దకు వెళ్లడం కాదు కదా కనీసం అటువైపు కన్నెత్తి కూడా చూడరని కానీ అదే ఒక పేదవాడు 50 గజాల లో చిన్న రేకుల రూము నిర్మించుకుంటే అదే అధికారులు ఆగమేఘాల మీద వచ్చి ఎలాంటి నోటీసులు లేకుండా ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా జెసిబి తో నేల మట్టం చేస్తారని విమర్శిస్తున్న స్థానికులు. ఇక నుంచైనా బడా బాబులు ఇచ్చే అమ్యామ్యాలకు ఆశ పడకుండా ఎలాంటి అక్రమ నిర్మాణాలకు సహకరించకుండా కార్పొరేషన్ ఆదాయానికి గండి పడకుండా సహకరించాలని అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్న స్థానికులు

# మా ప్లాన్ మాకుంది!



- కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణపై వివక్ష.. రేవంత్ రెండు కీలక నిర్ణయాలు
- తెలంగాణపై కేంద్ర ప్రభుత్వ వివక్షకు వ్యతిరేకంగా, రాష్ట్ర హక్కులను కాపాడేలా అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెడతామని వెల్లడి
- ఇది నాయుడు, నితీష్ డిపెండెంట్ అలయన్స్
- కాంగ్రెస్ ఎంపీలతో పాటు మిగతా పార్టీల ఎంపీలు పార్లమెంట్లో నిరసన చేయాలి
- కేంద్ర బడ్జెట్ కక్షపై పార్లమెంట్, అసెంబ్లీలో కార్యాచరణ ఉంటుంది
- బండి సంజయ్, కిషన్ రెడ్డి బానిసలాగా కాకుండా, తెలంగాణ పౌరునిగా ఆలోచించాలి
- మోదీ.. ఇది సరికాదు.. కేంద్ర బడ్జెట్‌పై రేవంత్ ఫైర్
- మా మంత్రులు కూడా కేంద్ర మంత్రులను కలిశారు
- 18 సార్లు ఢిల్లీ వెళ్లి నిధులు ఇవ్వాలని కోరాం.

**హైదరాబాద్**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్-2024లో తెలంగాణకు ఎలాంటి కేటాయింపులు లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణపై కేంద్ర ప్రభుత్వ వివక్షకు వ్యతిరేకంగా, రాష్ట్ర హక్కులను కాపాడేలా బుధవారం నాడు అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెడతామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. మంగళవారం నాడు మీడియాతో మాట్లాడిన ముఖ్యమంత్రి.. కేంద్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. కేంద్ర బడ్జెట్ 'కుర్చీ బచావో బడ్జెట్' లాగా ఉందని విమర్శలు గుప్పించారు. ఇంత కక్షపూరిత బడ్జెట్ గతంలో తాను ఎప్పుడూ లేదన్నారు. తెలంగాణ ఓట్లు, సీట్లు మాత్రమే బీజేపీకి కావాలని ఎన్నికల ముందే చెప్పిన విషయాన్ని మరోసారి రేవంత్ గుర్తు చేశారు. ఇది నాయుడు, నితీష్ డిపెండెంట్ అలయన్స్. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ పట్ల కక్షపై అసెంబ్లీలో చర్చకు తీర్మానం చేయాలని మంత్రి శ్రీధర్ బాబుకు సూచించాం. కాంగ్రెస్ ఎంపీలతో పాటు మిగతా పార్టీల ఎంపీలు పార్లమెంట్లో నిరసన చేయాలి. కేంద్ర బడ్జెట్ కక్షపై పార్లమెంట్, అసెంబ్లీలో - మిగతా3లో

## ఘట్ కేసర్ ప్రభుత్వ భూమిలో యదేచ్చగా మట్టి తవ్వకాలు- పట్టించుకోని రెవెన్యూ అధికారులు







**షణ్ముఖ వెలుగు ఘట్ కేసర్ ప్రతినిధి జులై 24**

ఘట్ కేసర్ మండల ప్రభుత్వ భూముల్లో అనుమతులు లేకుండా అక్రమార్కులు రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై యదేచ్చగా మట్టి తవ్వకాలు చేపడుతున్నారు. రాత్రికి రాత్రే సర్కారు భూముల్లో తవ్వకాలు చేపట్టి మట్టిని వేల రూపాయలకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వ ఆదాయానికి భారీగానే గండి కొడుతున్నా కూడా అధికారులు మాత్రం అటు వైపు కన్నెత్తి చూడకపోవడం పై అధికారులకు ముడుపులు బాగానే అందుతున్నా యనే అనుమానం గట్టిగానే వ్యక్తం చేస్తున్న స్థానికులు. ఘట్కేసర్ మండలంలోని అవుషాపూర్ గ్రామంలో సర్వే నెంబర్ 96 లోని ప్రభుత్వ భూమి దాదాపు 5 ఎకరాల్లో మట్టి తవ్వకాలు మొదలు పెట్టారు. ఇక్కడ తవ్విన మట్టిని మొరాన్ని ప్రైవేటు వెంచర్ లకు నగరానికి తరలిస్తూ లక్షల రూపాయలు దండుకుంటున్నారు. ఇంతకు ముందే ఈ ప్రభుత్వ భూమిలో ఒక బడా రియల్ ఎస్టేట్ సంస్థ ప్రభుత్వ భూమిని కబ్జా చేసి రోడ్డు నిర్మాణం చేపట్టింది. అయితే రెవెన్యూ యంత్రాంగం మాత్రం ప్రభుత్వ భూమి సూచిక బోర్డు ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు. ప్రభుత్వ భూమి సూచిక బోర్డును కూడా లెక్క చేయకుండా అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టి ఆ ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు పావులు కదుపుతున్నారు. అలాగే కొర్రెముల రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ లు 368,369 లోని ప్రభుత్వ భూమిలో జోరుగా మట్టి తవ్వకాలు చేపట్టి మట్టిని తరలిస్తున్నారు. సెలవు రోజుల్లో ఎక్కువగా మట్టి తవ్వకాలు చేపట్టి టిప్పర్ లతో మట్టిని నగరానికి తరలిస్తున్నారు. విలువైన ప్రభుత్వ భూముల్లో నుంచి ప్రైవేటు వెంచర్ల కోసం దారులు వేసుకుంటున్నా కూడా అధికారులు చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూముల్లో అక్రమంగా జరిగే మట్టి తవ్వకాలను నిలిపివేయాలని వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



## ఆర్యవైశ్య కార్పొరేషన్ కు బడ్జెట్ లో వెయ్యి కోట్లు కేటాయించాలి

**షణ్ముఖ వెలుగు జగిత్యాల జిల్లా ప్రతినిధి జూలై 23** ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ను మర్యాదపూర్వకంగా కలిసి ఆర్యవైశ్య కార్పొరేషన్ కు వెయ్యి కోట్ల నిధులు కేటాయించాలని వినతి పత్రం అందజేసిన తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత ఆర్య వైశ్యులలో నిరుపేదలు చాలామంది ఉన్నారు వారి చదువులకు వారికి ఆర్థిక స్తోమత అందించడానికి కార్పొరేషన్ కు విధులు అవసరం ఉంటుందని కోరారు

వెలుగు
బుధవారం 24
జూలై 2024

# తిరుమలాయపాలెం మండల కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి పనులు ప్రారంభించాలి

అఖిలపక్షం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టమైన హామీ ఇచ్చే వరకు ఉద్యమం కొనసాగుతుంది




**షణ్ముఖ వెలుగు తిరుమలాయపాలెం ప్రతినిధి జూలై 23** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో మంజూరైన వంద పడకల ఆసుపత్రి ని తిరుమలాయపాలెం లోనే కొనసాగించి పనులు ప్రారంభించాలని కోరుతూ మంగళవారం అఖిల పక్షాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని 35 పడకల ఆసుపత్రి ముందు రిలే నిరాహార దీక్షలు లను మహిళా సంఘం ఐద్వా జిల్లా నాయకురాలు దొండేటి సుగుణమ్మ ప్రారంభించారు తిరుమలాయపాలెం మండల కేంద్రంలో 2023 ఆగస్టులో మంజూరైన వంద పడకల హాస్పిటల్ ను తిరుమలాయపాలెం అనే కొనసాగించాలని పనులను ప్రారంభించాలని కోరుతూ సిపిఎం ప్రజాపంద మాస్ లైన్ కాంగ్రెస్ పార్టీ అఖిలపక్షాల ఆధ్వర్యంలో హాస్పటల్ ముందు రిలే నిరాహార దీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిరాహార దీక్షను ఉద్దేశించి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ అఖిలపక్షాల పోరాట ఫలితంగా మంజూరైన వంద పడకల హాస్పిటల్ ను కూసుమంచి తీసపోవాలని ఆలోచన చేయటాన్ని నిరసిస్తూ వంద పడకల హాస్పటల్ పనులు ప్రారంభించాలని కూసుమంచి తీసుకుపోయే ఆలోచనను విరమించుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న డాక్టర్ల కౌన్సిలింగ్ తిరుమలయపాలెం హాస్పిటల్ ఆన్ లైన్ లో ఆగుపడకపోవడం వల్ల ఇక్కడ డాక్టర్లు అందరూ కూడా వేరే ప్రదేశాలకు వెళ్లి పోవాల్సిన పరిస్థితి ఉందని ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి డాక్టర్ లందరూ ఇక్కడే ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈ యొక్క దీక్షలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు ఈ యొక్క దీక్ష శిబిరాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ 100 పడకల హాస్పటల్ ఇక్కడే ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి కి చెప్పి తిరుమలాయపాలెం మండల అభివృద్ధికి సహకరిస్తానని ఆయన అన్నారు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి సోమన బోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇప్పటికైనా వంద పడకల ఆసుపత్రి తరలించే ఆలోచన విరమించుకోవాలని లేని ఎడల పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ యొక్క కార్యక్రమంలో పప్పుల ఉపేందర్ దొండేటి నిర్మలరావు ఇప్పుల పుష్పవతి తుళ్లూరి నాగేశ్వరరావు దొడ్డ లింగస్వామి బి ఎస్ పి జిల్లా అధ్యక్షులు మట్టి దుర్గాప్రసాద్ కొమ్ము శంకర్ దొడ్డలింగస్వామి నాగేశ్వరావు పర్వత నాగులు ఐద్వా జిల్లా నాయకురాలు దొండేటి సుగుణమ్మ నెరుసుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ జీతాలు, ఇతర సమస్యలు పరిష్కరించండి






లేదంటే సమ్మెలోకి పోతాం బండారి శేఖర్ హెచ్చరిక

**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో హైదరాబాదు జూలై 23** ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల పెండింగ్ జీతాలు ఇవ్వాలని పీఎఫ్ డబ్బు లు కార్మికుల ఖాతాలో జమ చేయాలని ఈ ఎస్ఐ సౌకర్యం కల్పించాలని కార్మికులకు ఐడి కార్డులు ఇవ్వాలని కాంట్రాక్ట్ యాజమాన్యం సూపర్ వైజర్ లు వేధింపులు అరికట్టాలని తదితర సమస్యల పైన వైద్య విద్య సంచాలకులు డాక్టర్ నవీన కు వినతిపత్రం అందజేశారు వెంటనే స్పందించిన డిఎంఇ కరీంనగర్ ప్రభుత్వ హాస్పటల్ సూపరిం టెండెంట్ తో కాంట్రాక్ట్ యాజమాన్యంతో మాట్లాడారు. సమస్య మరోసారి ఉత్పన్నమైతే కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. పెండింగ్ జీతాలు ఇతర సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చారు. హైదరాబాదులోని వైద్య విద్య సంచాలకులు డాక్టర్ నవీన ను కలిసిన వారిలో ప్రభుత్వ ఆసుపత్రి వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు బండారి శేఖర్ ప్రభుత్వ హాస్పిటల్ అధ్యక్ష కార్య దర్శులు పి అరుణ్ టి. కళావతి ఉపాధ్యక్షులు పి. శారద పాల్గొన్నారు.

# మహిళలకు పెద్దపీట



**న్యూ ఢిల్లీ :** ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పూర్తి స్థాయి బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం లోక్ సభలో ప్రవేశ పెట్టారు. తొమ్మిది సూత్రాల ఆధారంగా బడ్జెట్ రూపకల్పన చేసినట్లు చెప్పారు. వ్యవసాయ రంగంలో ఉత్పాదకత, ఉద్యోగ కల్పన ? నైపుణ్యాభివృద్ధి, సామాజిక న్యాయం, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలిక రంగం, పరిశోధన ? ఆవిష్కరణలు, తయారీ ? సేవలు, తర్వాతతరం సంస్కరణలు.. ఈ తొమ్మిది సూత్రాల ప్రాధాన్యంగా తీసుకుని బడ్జెట్ రూపొందించినట్లు తన ప్రసంగంలో విత్త మంత్రి ప్రకటించారు.ఇక ఈ బడ్జెట్ మొత్తంలో వివిధ రంగాలన్నింటికి కలిపి రూ.48.21 లక్షల కోట్ల కేటాయింపులు చేశారు. అంటే స్థూలంగా బడ్జెట్ పరిమాణం రూ.48.21 కోట్లు. ఇందులో మొత్తం ఆదాయాన్ని రూ.32.07 లక్షల కోట్లుగా, దానిలో పన్ను ఆదాయాన్ని రూ.28.83 లక్షల కోట్లుగా చూపించారు. ఈ ఏడాది ద్రవ్యలోటు 4.9 శాతంగా ఉండవచ్చని బడ్జెట్‌లో అంచనా వేశారు. అప్పులు, పన్నేతర ఆదాయాలు రూ.16 లక్షల కోట్లుగా అంచనా కట్టారు. అదేవిధంగా నూతన పింఛన్ విధానంలో త్వరలో మార్పులు చేయనున్నట్లు తెలిపారు.

ప్రభుత్వం పేదలు, మహిళలు, యువత, రైతులను దృష్టిలో పెట్లుకుని బడ్జెట్ ను రూపొందించిందని అన్నారు. ఈ తాత్కాలిక బడ్జెట్ లో ప్రభుత్వం తన పెట్టుబడి వ్యయం(క్యాపిటల్ ఎక్స్ పెండీచర్)ను ఏ మాత్రం మార్చకుండా యథాతథంగా రూ. 11.11 లక్షల కోట్లుగా ఉంచింది. ఐదేళ్లలో 20 లక్షల యువతకు కేంద్రం నైపుణ్య పథకాలు ప్రవేశపెట్టి శిక్షణ ఇవ్వనుందన్నారు. టాప్ 500 కంపెనీలలో కోటి మంది యువతకు 12 నెలల ఇంటర్న్ షిప్ అవకాశాలు కల్పించేనున్నట్లు పేర్కొన్నారు. ఇంటర్న్ షిప్ భత్యంగా నెలకు రూ.5000, వన్ టైమ్ అసిస్టెన్స్ కింద రూ. 6000 ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇక కంపెనీలు ఇంటర్న్ షిప్ వ్యయంలో 12 శాతం భరించాల్సి ఉంటుంది.బీహార్, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై కూడా దృష్టి సారిస్తామని నిర్మలా సీతారామన్ అన్నారు. బీహార్ లో విమానాశ్రయాలు, మెడికల్ కాలేజ్ లు, క్రీడల మౌలిక వసతులు ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బీహార్, ఝార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను అభివృద్ధి పరుస్తామన్నారు. కాగా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధికి రూ. 15000 కోట్లను కేటాయించారు.బడ్జెట్ ప్రభావం వల్ల ధరలు తగ్గిన వాటిల్లో మూడు రకాల క్యాన్సర్ మందులు, మొబైల్ ఫోన్లు, ఛార్జర్లు, దిగుమతి చేసిన బంగారం, దిగుమతి చేసిన వెండి ఉన్నాయి. లెదర్ గూడ్స్ , సీఫుడ్, ఎక్స్ రే ట్యూబ్‌లు, రొయ్యలు, ఫిష్ ఫీడ్, ఉక్కు, రాగి, సోలార్ సెల్స్-ప్యానళ్ల తయారీకి అవసరమైన వస్తువులు, 25 రకాల క్రిటికల్ మినరల్స్, బ్రూడ్‌స్టాక్, పాలీచేటి వార్మ్స్, ష్రింప్, ఫిష్ ఫీడ్, మిథైలిన్ డైఫినైల్ డిసోసియనేట్(ఎండీఐ) ఉన్నాయి. ఇక ధరలు పెరిగిన వస్తువుల్లో ప్లాస్టిక్ ఐటమ్‌లు, పవీసీ ఫ్లెక్స్ బ్యానర్లు, సోలార్ గ్లాస్, టిన్డ్ కాపర్ ఇంటర్‌కనెక్ట్, అమ్మోనియం నైట్రేట్ ఉన్నాయి.మొబైల్ ఫోన్లపై, యాక్సెసరీలపై, ఛార్జెస్ పై 15 శాతం తగ్గింపు ఉంటుందన్నారు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు రూ. 1.52 లక్షల కోట్లు కేటాయించారు. ఉన్నత విద్య, దేశీయ సంస్థలకు రూ. 10 లక్ష ల కోట్లు కేటాయించారు. ఇకపోతే స్థూల జాతీయోత్పత్తి(జిడిపి) లోటు 4.9 శాతం ఉండగలదన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 4.5 శాతం ఆర్థిక లోటుకే చేరుకోవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు.ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదాయపు పన్ను చట్టం, 1961 యొక్క సమగ్ర సమీక్షను కూడా ప్రకటించారు. ఇది సంక్షిప్తంగా, సులభంగా చదవడానికి , వ్యాజ్యాన్ని తగ్గించడానికి ఉద్దేశించబడింది. “ఆరు నెలల్లో పూర్తవుతుంది” అని కూడా ఆమె అన్నారు.

## తెలంగాణ విద్యారంగం పట్ల కక్ష్య పూరితంగా వ్యవహరిస్తున్న నరేంద్ర మోడీ

విభజన హామీ చట్టం ప్రకారం తెలంగాణకు రావాల్సిన విద్యాసంస్థలను ఒక్కటి కూడా కేటాయించలేదు

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్




**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి జూలై 24** కేంద్ర ఆర్థిక శాఖ నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించకపోవడం దుర్మార్గమని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ అన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం విద్యను కాషాయీకరణ చేసే విధంగా కుట్ర చేస్తుందని,నూతన జాతీయ విద్యా విధానం ద్వారా విద్య కార్పోరేటీకరణ కాషాయీకరణ చేసే విధంగా అడుగులు వేయడం శోచనీయం. తెలంగాణ రాష్ట్ర విభజన హామీల లో ఉన్న విద్యా సంస్థలను తెలంగాణకు కేటాయించకుండా మోడీ ప్రభుత్వం తెలంగాణ పట్ల వివక్ష చూపిస్తూ బడ్జెట్ ప్రవేశ పెట్టారు. యూనివర్సిటీల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించక పోవడం ఎంత వరకు సమంజసమని తెలంగాణకు సంబంధించి విభజన హామీలో ఉన్న ట్రిపుల్ ఐటీ జిల్లాకు ఒకటి కేంద్రీయ విశ్వవిద్యాలయం జిల్లాకు ఒక నవోదయ పాఠశాల గిరిజన యూనివర్సిటీకి నిధులు కేటాయించకుండా బడ్జెట్ పెట్టడం తెలంగాణ విద్యారంగంపై బీజేపీ ప్రభుత్వం తన కుట్రను వెల్లడించింది. విద్యను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నదని దేశంలో ఉన్న యూనివర్సిటీ లను అభివృద్ధి చేయకుండా దేశంలోకి విదేశీ యూనివర్సిటీ లను ఆహ్వానిస్తూ ప్రభుత్వ యూనివర్సిటీ లను నిర్వీర్యం చేయడానికి కుట్రలు పన్నుతున్నారు. రాష్ట్ర బీజేపీ ఎంపీలు ఢిల్లీలో పార్లమెంటులో తెలంగాణ విభజన హామీలపై కేంద్రాన్ని నిలదీయాలని గుజరాత్ గులాం లకు బానిసలుగా ఉండి తెలంగాణకి ద్రోహులుగా బీజేపీ ఎంపీలు ఉన్నారని కేంద్ర ప్రభుత్వం విద్యలో పది శాతం నిధులు కేటాయించాల్సిన అవసరం ఉన్న కేవలం రెండు నుండి మూడు శాతం లోపు నిధులు మాత్రమే కేటాయిస్తూ విద్యారంగం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఈ బడ్జెట్ లో విద్యకు సంబంధించిన వాటిపై జీఎస్టీ ఎత్తివేయకుండా అదనపు భారం మోపడం దుర్మార్గమని తక్షణమే కేంద్ర ప్రభుత్వం విద్యా రంగానికి అధిక నిధులు కేటాయించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శి చిన్న ఎండీ అన్వర్ ఉపాధ్యక్షులు హరీష్ నాయకులు గోపి అరవింద్ మహేష్ హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర బిజెపి ఎంపిలు రాజీనామా చేయాలి

కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిన మోడీ ప్రభుత్వం

టి పిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి



**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో హైదరాబాదు జూలై 23** కేంద్ర ప్రభుత్వం ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో విమర్శించారు. మంగళవారం నాడు పార్లమెంట్ లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రాన్ని పూర్తిగా విస్మరించారని రాష్ట్రానికి అన్యాయం చేశారని ఆరోపించారు. ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రం నుండి 8 పార్లమెంటు స్థానాలను ప్రజలు కట్టబెట్టడం తో ఈసారి కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రానికి అధిక నిధులు వస్తాయని తెలంగాణ ప్రజలంతా అంచనా వేసినప్పటికీ కేంద్ర బడ్జెట్ లో నిధుల కేటాయింపు ఉసేఎత్తకపోవడం శోచనీయమన్నారు. ఎన్డీఏ కూటమిలోని కీలకమైన టిడిపి జెడియూ పార్టీలను ప్రసన్నం చేసుకునేందుకు ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ గా పేర్కొన్నారు. బీహార్ రాష్ట్రానికి రూ. 41 వేల కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.15 వేల కోట్ల నిధులను కేటాయించడం పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కావడానికి నిధులు కేటాయించి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారనీ ధ్వజమెత్తారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ విభజన హామీల ప్రస్తావన లేకపోవడం బాధాకరమని విభజన హామీలలో ఉన్న ఐటి ఆర్ ఖాజిపేట రైల్వే కోచ్ సెంటర్, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీలకు నిధుల కేటాయింపు జాతీయ రహదారులు ఇతర అంశాలకు ఎలాంటి నిధులను కేటాయించకుండా తెలంగాణకు మొండి చెయ్యి చూపిందనీ టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి విమర్శించారు.

## ఏపీపి ఏజీపీ లను ఘనంగా సన్మానించిన మెట్ పల్లి బార్ అసోసియేషన్



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి జూలై 23** మెట్ పల్లి కోర్టులో విధులలో చేరిన నూతన ఏపీపీ గాదారి ప్రణయ్ ఏజీపీ అబ్దుల్ హాఫీజ్ లను మెట్ పల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా బార్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి మాట్లాడుతూ నూతనంగా విధుల్లో చేరిన ఏపీపీ ఏజీపీ లు న్యాయవాదులతో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తునికి వేణుగోపాల్ ఉపాధ్యక్షుడు ఎలుముల రాంబాబు సంయుక్త కార్యదర్శి రాంపల్లి జగన్ కోశాధికారి రాజేష్ శెట్టి లేడి రిప్రజెంటేటివ్ కాజీపేట స్రవంతి సీనియర్ ఈసీ మెంబెర్ ఒజ్జెల శ్రీనివాస్ న్యాయవాదులు సోమా భూమేశ్వర్ కోటగిరి వెంకటస్వామి బక్కూరి రమేష్ తోగిటి రాజశేఖర్ మ్యాన నరహరి జేడీ సుధాకర్ ధ్యావని సత్యనారాయణ శంకర్ తదితరులు పాల్గోన్నారు.

# మా ప్లాన్ మాకుంది..!

-మొదటిపేజీ తరువాయి

కార్యాచరణ ఉంటుంది. బండి సంజయ్, కిషన్ రెడ్డి బానిసలాగా కాకుండా, తెలంగాణ పౌరునిగా ఆలోచించాలి. పునర్విభజన చట్టంలో తెలంగాణకు ఇవ్వాల్సినవి ఎందుకు ఇవ్వడం లేదో బండి సంజయ్, కిషన్ రెడ్డి చెప్పాలి. కేంద్రం నిధులు ఇవ్వకున్నా మా ప్రణాళికలు మాకు ఉన్నాయి. మోదీ పెద్దన్న లాగా కనిపించడం లేదు' అని రేవంత్ విమర్శించారు.

**కేసీఆర్‌పై ఇలా..**

ఇదే మీడియా సమావేశంలో మాజీ సీఎం కేసీఆర్, సౌత్ ఇండియాపై సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు వ్యాఖ్యలు చేశారు. 'కేంద్ర బడ్జెట్ కక్షపై కలిసివచ్చేది ఎవరు..? చీకటి ఒప్పందాలు చేసుకుంది ఎవరు..? అనేది రేపు తేలిపోతుంది. కేసీఆర్ సభకి వస్తే తెలంగాణ ప్రజల కోసం నిలబడుతున్నట్లు లేదంటే కిషన్ రెడ్డితో కలిసి ఉన్నట్లు అర్థం చేసుకోవచ్చు. దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం పెట్టాలని అనుకున్నాను. ఇప్పటికే రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ఈ విషయం మాట్లాడాను. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సానుకూలంగా స్పందించారు. దక్షిణాది రాష్ట్రాలు ఓట్లు వేసే యంత్రాలుగా కనిపిస్తున్నాయి' అని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

**మోదీ.. ఇది సరికాదు**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్-2024పై తెలంగాణకు ఎలాంటి కేటాయింపులు లేకపోవడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో స్పందించారు. తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష చూపిందని మండిపడ్డారు. తెలంగాణపై కేంద్రం కక్ష సాధించినట్లుందని.. బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ' ప్రధాని తెలంగాణకు వస్తే స్వాగతం పలికి పెద్దన్న పాత్ర పోషించమని అడిగాను. పెద్దన్నలా ఉండాల్సిన ప్రధానికి ఇది సరికాదు. ఢిల్లీకి వెళ్లి



కేంద్రాన్ని నిధులు అడిగాం. ప్రధాని మోదీని నేనే మూడుసార్లు కలిసి అడిగాను. కేంద్ర, రాష్ట్ర సంబంధాలను మెరుగుపరుద్దామని ప్రధానితో చెప్పాను. అయినా తెలంగాణకు అన్యాయం జరిగింది. మా మంత్రులు కూడా కేంద్ర మంత్రులను కలిశారు. 18 సార్లు ఢిల్లీ వెళ్లి నిధులు ఇవ్వాలని కోరాం. బడ్జెట్‌లో తెలంగాణ పదాన్ని నిషేధించారు. తెలంగాణ పదాన్ని పలకడానికి కేంద్ర ప్రభుత్వం ఇష్టపడడం లేదు. తెలంగాణ ఏర్పాటు పట్ల మోదీకి ఉన్న కక్షను మరోసారి చాటారు' అని రేవంత్ తీవ్ర విమర్శలు గుప్పించారు.

**ఏపీకి సరే మా సంగతేంటి..?**

'ఏపీకి ఎన్నిరకాలుగా కేటాయింపులు చేయాలో అన్ని రకాలుగా కేటాయించారు. ఏపీకి ఎందుకు నిధులు ఇస్తున్నారు..? అని మేం అడగడం లేదు. పునర్విభజన చట్టంలో పేర్కొన్నట్టు ఏపీకి నిధులు కేటాయించారు. తెలంగాణ విషయంలో ఇంత కక్ష ఎందుకు?. గుజరాత్‌కు ఎలా నిధులు కేటాయించారో, మూసీకి అలా నిధులు కేటాయించామని ప్రధాని మోదీని అడిగాను. హైదరాబాద్‌కు నిధులు ఇస్తే దేశ ఎకానమికి ఉపయోగపడుతుందని మోదీకి వివరించాను. పదేండ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యంతో ఐటీఐఆర్ కారిడార్ మరుగున పడింది. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ స్లోగన్ బోగస్ అని బీజేపీ నిరూపించింది. వికసిత్ భారత్‌లో మా రాష్ట్రం ఉండదా?' అని కేంద్రంపై రేవంత్ ప్రశ్నల వర్షం కురిపించారు.

**కుర్చీ బచావో..!**

'కేంద్ర బడ్జెట్ కుర్చీ బచావో బడ్జెట్‌లాగా ఉంది. ఇంత కక్షపూరిత బడ్జెట్ గతంలో ఎప్పుడూ లేదు. తెలంగాణ ఓట్లు, సీట్లు మాత్రమే బీజేపీకి కావాలని ఎన్నికల ముందే చెప్పాను. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బాధ్యత వహించి మోదీ మంత్రివర్గం నుంచి తప్పుకోవాలి. ప్రతి రాష్ట్రంలో ఐఐఎం ఉంది. తెలంగాణకి ఇవ్వండి అని లేఖ రాశాను. తెలంగాణకు ఐఐఎం ఇవ్వము అని ధర్మేంద్ర ప్రధాన్ మూడు రోజుల క్రితం లేఖ రాశారు. కేంద్ర బడ్జెట్ ఏపీ, బీహార్ కోసమే పెట్టినట్టు ఉంది. కుర్చీ లాలూచీలో తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు. మా ఎంపీలతో పార్లమెంట్‌లో నిరసన తెలియచేస్తాం. తెలంగాణకి అన్యాయం జరుగుతుంటే తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు చూస్తూ ఊరుకోరు. ఏపీ పునర్విభజన చట్టంలో ఏపీకి ఇవ్వాల్సిన అంశాలతో పాటు తెలంగాణకి ఇవ్వాల్సిన అంశాలు ఉన్నాయి. బడ్జెట్ సవరించే అవకాశం ఉంది. బడ్జెట్ సవరించి మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, ఫార్మా విలేజ్ నిర్మాణం కోసం నిధులు ఇవ్వాలి. బీజేపీ చేతకానీ తనం, బానిస మనస్తత్వం వల్ల తెలంగాణ అన్యాయం అవుతోంది' అని కేంద్రంపై రేవంత్ మండిపడ్డారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలం 25న మేడిగడ్డ పర్యటనకు వెళ్తాం

ఈ నెల 25న అసెంబ్లీలో బడ్జెట్ అనంతరం.. అదేరోజు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలంతా మేడిగడ్డ పర్యటనకు బయలుదేరుతుందని.. 26న కన్నెపల్లి పంప్‌హౌస్‌ను సందర్శించనున్నట్లు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రకటించారు. మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, కోవా లక్ష్మి, విజయుడు, ఎమ్మెల్సీ సురభి వాణిదేవితో కలిసి తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీకి చెరో ఎనిమిది సీట్లలో గెలిపిస్తే.. బడ్జెట్‌లో తెలంగాణకు గాడిదగుడ్డు ఇచ్చారన్నారు.

**బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు నిరసన తెలపాలి..**

రేపు పార్లమెంట్‌లో కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలపాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఎల్పీ సమావేశం కేసీఆర్ అధ్యక్షతన 3గంటల పాటు జరిగిందన్నారు. శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా మధుసూధనచారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ ఎల్పీ మిగతా కార్యవర్గాన్ని త్వరలో ప్రకటిస్తామన్నారు. ఈ నెల 25న అసెంబ్లీలో బడ్జెట్ అనంతరం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ బృందం మేడిగడ్డకు బయలుదేరుతుందన్నారు. 26న మేడిగడ్డ, కన్నెపల్లి పంప్‌హౌస్‌ను సందర్శించనున్నట్లు తెలిపారు. లక్షల క్యూసెక్కుల నీరు గోదావరిలో వృథాగా పోతున్నా ప్రభుత్వం పంపుల ద్వారా ఎత్తిపోయడం లేదని విమర్శించారు. మిడ్



మానేరు, కొండ పోచమ్మ సాగర్, రంగ నాయక సాగర్‌లో నీరు నింపి రైతుల పొలాలకు తరలించాలని ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచుతామన్నారు.

**నిరుద్యోగ సమస్యపై వాయిదా తీర్మానం**

ప్రజా సమస్యలను లేవనెత్తేందుకు ఎల్పీ సమావేశంలో కార్యాచరణ ఖరారు చేశామన్నారు. నిరుద్యోగుల సమస్యలపై రేపు చర్చ కోసం రేపు అసెంబ్లీలో వాయిదా తీర్మానం ఇవ్వనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఏడునెలల్లో పాల్పడ్డ కుంభకోణాలపై అసెంబ్లీలో నిలదీస్తామన్నారు. పౌరసరఫరాలశాఖలో కుంభకోణాలు జరిగాయని.. వాటిని లేవనెత్తనున్నట్లు తెలిపారు. వేరే రాష్ట్రాల్లో నిషేధించిన బీర్లను ఇక్కడ ప్రవేశ పెట్టేందుకు చేసిన ప్రయత్నాల వెనుక ఉన్న అదృశ్య శక్తుల బండారాన్ని బయట పెట్టాలని అసెంబ్లీలో నిలదీస్తామన్నారు. మంత్రికి తెలియకుండానే నిషేధిత బీర్ల ప్రవేశం కోసం ప్రయత్నం ఎలా జరిగింది అనే దానిపై చర్చకు పట్టుబడుతామన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపుపై అసెంబ్లీలో ప్రస్తావిస్తామన్నారు. కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో మిగిలి పోయిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు తమ ప్రభుత్వం చెల్లించిందని గుర్తు చేశారు.

**పార్టీ ఫిరాయింపులపై ప్రత్యేక వ్యూహంతో..**

ప్రభుత్వం అనేది నిరంతర ప్రక్రియ అన్న ఆయన.. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే ప్రక్రియలో జాప్యంపై నిలదీస్తామని చెప్పారు. రైతు భరోసాలో ఆలస్యంపై ప్రభుత్వంపై ఒత్తిడి పెంచనున్నట్లు తెలిపారు. ఫిరాయింపులపై అసెంబ్లీలో ప్రత్యేక వ్యూహంతో ముందుకు వెళ్తామన్నారు. కేసీఆర్ అన్ని అంశాలపై తమకు దిశానిర్దేశం చేశారన్నారు. కేంద్ర రాష్ట్రాల మధ్య సత్సంబంధాల కోసమే మంత్రులతో భేటీలు అన్న రేవంత్ ఇప్పుడు చెబుతారని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ తెలంగాణకు జరిగిన అన్యాయంపై మాట్లాడారా? అంటూ నిలదీశారు. రాహుల్ గాంధీతో తెలంగాణకు జరిగిన అన్యాయంపై రేవంత్ మాట్లాడించాలని.. ప్రధాని కార్యాలయం ఎదుట కాంగ్రెస్ ఎంపీలు ధర్నా చేయాలన్నారు. పార్లమెంట్ పోడియం దగ్గరకు వెళ్లి కాంగ్రెస్ బీజేపీ ఎంపీలు నిరసన తెలిపాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ అధ్యక్షతన జరిగిన బీఆర్ఎల్పీ సమావేశానికి ముందస్తు అనుమతితోనే కొందరు ఎమ్మెల్యేలు భేటీకి హాజరుకాలేదని తెలిపారు.

# పెద్దవాగు ప్రాజెక్టు గండికి అసలు కారకులెవరు

**ఖమ్మం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పెద్దవాగు ప్రాజెక్టు గండికి అసలు కారకులెవరు.? రెండు తెలుగు రాష్ట్రాల నడుమ ఉన్న ఈ ప్రాజెక్టుకు భారీ గండి పడి పెద్ద ఎత్తున నష్టం వాటిల్లడానికి బాధ్యులెవరు.? ఈ గండి పడటానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిర్లక్షమే కారణమా.? లేక తెలంగాణ ప్రభుత్వ ఏమరుపాటు కారణమా..? ఇప్పుడు ఈ ప్రశ్నలు ఇరు రాష్ట్రాల ప్రజల మెదళ్లను తొలుస్తున్నాయి. ఈ ప్రాజెక్టుకు పడిన భారీ గండితో రూ.150 కోట్ల మేర నష్టం వాటిల్లిందని అధికారులు అంచనా వేస్తున్నారు. 1975వ సంవత్సరంలో ఈ మధ్యతరహా ప్రాజెక్టును నాటి రాష్ట్ర ప్రభుత్వం నిర్మించింది. అశ్వారావుపేట మండలం నారాయణపురం గ్రామ సమీపంలో ఈ ప్రాజెక్టు నిర్మితమైంది. అయితే రాష్ట్రం విడిపోయిన తర్వాత ఈ ప్రాజెక్టు తెలంగాణలో మిగిలిపోగా దీని కింద సాగయ్యే ఆయకట్టు మొత్తం ఆంధ్రప్రదేశ్ లో భాగమైంది. దీంతో ఈ ప్రాజెక్టుకు ఇరు రాష్ట్రాలతో అనుబంధం ఏర్పడింది. తాజాగా భారీ, మధ్య తరహా ప్రాజెక్టుల సామర్థ్యం, క్రస్ట్ గేట్ల పని తీరుపై రాష్ట్ర నీటి పారుదల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. పెద్ద వాగు ప్రాజెక్టుకు గండి పడిన తీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో చీఫ్ ఇంజనీర్లు ఎస్ఈ, ఈఈ, డీఈఈ, ఏఈఈ, ఏఈలు క్షేత్ర స్థాయిలో ఉండి ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో నలుగురు అధికారులను బాధ్యులను చేస్తూ వారికి మెమోలు జారీ చేసినట్లు తెలుస్తోంది. పెద్దవాగు ప్రాజెక్టుకు గండి కారణంగా సుమారు రూ.150 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు అంచనా వేశారు. గండి కారణంగా వరద పోటెత్తి



గ్రామాలను ముంచెత్తింది. తెలంగాణ ప్రాంతంలో పంట నష్టపోయిన రైతులని ఆదుకోవటానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్ద మనస్సుతో ఉన్నారు" అని తుమ్మల చెప్పారు."ప్రకృతి విపత్కర పరిస్థితుల్లో గతంలో 1989 లో ఈ ప్రాజెక్ట్ ఆనకట్ట తెగిపోయింది. మళ్ళీ 35 ఏళ్ల తరువాత భారీ వర్షాలు, వరదల వల్ల ప్రాజెక్ట్ ఆనకట్ట తెగింది. వరదలో చిక్కిన 30 మందిని ఎలాంటి ప్రాణ నష్టం లేకుండా ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయం చేసుకొని కాపాడాం " అని వెల్లడించారు."భారీ వర్షాలు, వరదల

కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని వేలాది ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. ఊళ్లకు ఊళ్ళు ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాల్సి వచ్చింది. కాగా పెద్ద వాగు ప్రాజెక్టు పరిశీలనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ప్రత్యేక బృందాలు క్షేత్ర స్థాయి పరిశీలనకు రానున్నాయి. పెద్దవాగు ప్రాజెక్ట్ 1975లో ప్రారంభమై 1981 లో నిర్మాణం పూర్తి చేసుకుందని మంత్రుల తుమ్మల తెలిపారు. రాష్ట్ర విభజన తో ప్రాజెక్ట్ తెలంగాణలో, ఆయకట్టు ఆంధ్రాలో ఉందన్నారు. గత ప్రభుత్వాలు ప్రాజెక్ట్ మరమ్మత్తులు చేయకపోవడం వల్ల ప్రాజెక్ట్ కట్ట కోతకు గురైందని చెప్పారు."గుబ్బల మంగమ్మ అటవీ ప్రాంతంలో 31 సెంటి మీటర్ల భారీ వర్షం వల్ల 80 వేల క్యూసెక్కుల వరద నీరు పోటేత్తడంతో కట్ట మూడు చోట్ల గండ్లు పడి వరద నీరు సమీపంలోని గుమ్మడివల్లి, కొత్తూరు, నారాయణపురం గ్రామాలతో పాటు వేలేరుపాడు మండలంలోని పలు

వల్ల గండి పడ్డ పెద్దవాగు ప్రాజెక్ట్ స్థితిగతులు, నష్టపోయిన రైతుల గురించి సీఎం రేవంత్ రెడ్డి కి వివరించాం. పెద్దవాగు వరద బీభత్సం వల్ల నష్టపోయిన రైతాంగం వివరాలు సేకరించాల్సిందిగా సీఎం రేవంత్ సూచన చేశారు. ముఖ్యమంత్రి సూచనలకు అనుగుణంగా పంట నష్టపోయిన రైతులు వివరాలు సేకరించాల్సిందిగా జిల్లా కలెక్టర్ ను ఆదేశించాం. నష్టపోయిన రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగు కోసం ఇన్పుట్ సబ్సిడీ అందజేతపై ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఆస్తి నష్టం జరిగిన వారికి, పంట నష్టం జరిగిన రైతులకు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తుంది. ప్రాజెక్ట్ మరమ్మతుల కోసం ఇరు రాష్ట్రల అధికారులు సమావేశం నిర్వహించి తగిన కార్యచరణ చేస్తాం." అని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

## ఎడ్యుకేషన్‌పై ప్రభుత్వం కీలక నిర్ణయం

**హైదరాబాద్:** ఎడ్యుకేషన్ విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. డే స్కూల్ కాకుండా సెమీ అండ్ రెసిడెన్షియల్ పాఠశాలలు త్వరలోనే ప్రారంభం కాబోతున్నాయని ప్రకటించారు. ఇప్పుడున్న ప్రభుత్వ విద్యకంటే నాణ్యమైన విద్యను అందించాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోందని వివరించారు. ఈరోజు (మంగళవారం) తెలంగాణ సచివాలయంలో భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడుతూ... ఒక్కో పాఠశాల కోసం రూ.80 నుంచి రూ. 100 కోట్లు ఖర్చు చేయబోతున్నామని అన్నారు. ఒక్రేజ్, బిర్లా ఓపెన్ స్కూల్స్ టైప్ ప్రభుత్వ పాఠశాలలు రాబోతున్నాయని చెప్పారు. ప్రతీ మండలానికి రెండు లేదా మూడు పాఠశాలలు తొలుత రాబోతున్నాయని అన్నారు. రుణమాఫీపై ప్రతిపక్షాలు హైదరాబాద్‌లో కూర్చొని మాట్లాడొద్దని హితవు పలికారు. రుణమాఫీపై ప్రజలు, రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. స్మితా సబర్వాల్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారన్నారు. సోషల్ మీడియా వేదికగా చేసిన వ్యాఖ్యలు ప్రభుత్వానికి ఏం సంబంధం? అని ప్రశ్నించారు. సోషల్ మీడియాలో భావ ప్రకటన స్వేచ్ఛ ఉంటుందని చెప్పారు. బీఏసీలో బీఆర్ఎస్ నేతలు పేర్లు మార్చుకున్నారని.. అందుకే ఆ సమావేశం ఆలస్యమైందని చెప్పారు. తమది ప్రజా ప్రభుత్వమని.. ప్రతీ అంశంలో ప్రజాస్వామ్యంగా వ్యవహరిస్తున్నామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## కేంద్ర బడ్జెట్ మొత్తంలో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం బాధాకరం

**హైదరాబాద్ :** తెలుగు కోడలు నిర్మలా సీతారామన్ తెలంగాణ రాష్ట్రానికి కూడా ఏమైనా భారీగా బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తారని ఆశించాం.. దక్కింది శూన్యం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. కేంద్ర బడ్జెట్‌పై కేటీఆర్ స్పందిస్తూ.. బడ్జెట్ మొత్తంలో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం బాధాకరమన్నారు.



రూ. 48 లక్షలు ఇరవై ఒక్కవేల కోట్లతో బడ్జెట్ పెట్టినప్పటికీ కేవలం కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పెద్దపీట వేశారు. తెలంగాణ రాష్ట్రానికి మరొకసారి దక్కింది గుండు సున్నానే అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విజన చట్టంలో దాదాపు 35 హామీల పైన నిర్ణయం తీసుకోవాలని గతంలో కేసీఆర్ కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. అనేకసార్లు అభ్యర్థిస్తూ లేఖలు కూడా రాశాం. ములుగు యూనివర్సిటీకి అదనపునిధులు, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ.. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఊసే లేదు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎన్నిసార్లు అడిగినా పట్టించుకోలేవటం లేదు అని కేటీఆర్ తెలిపారు.

ఐఐఎం సహా నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ వంటి కేంద్ర జాతీయ సంస్థలను ఇవ్వమని మేము కోరినప్పటికీ ఒక్కటి కూడా ఇవ్వలేదు. తెలంగాణ నుంచి ముంబై- నాగపూర్, బెంగళూరు- చెన్నై వంటి మార్గాల్లో పారిశ్రామిక కారిడార్లకు నిధులు అడిగినప్పటికీ వాటి గురించి స్పందన లేదు. మెగా పవర్ లూమ్ క్లస్టర్‌తో పాటు నూతన హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని అడిగిన కూడా కేంద్రం స్పందించలేదన్నారు.

తెలంగాణ ముఖ్యమంత్రి, మంత్రులు వెళ్లి ఢిల్లీలో అడిగిన వాటిని కూడా పట్టించుకోలేదు. తెలంగాణకు మరోసారి ఈ కేంద్ర బడ్జెట్లో దక్కింది గుండు సున్నా. తెలంగాణలో 16 స్థానాలను బీజేపీ, కాంగ్రెస్ వంటి జాతీయ పార్టీలకు ఇస్తే ఏం జరిగిందో తెలంగాణ ప్రజలు ఆలోచించాలి. 16 స్థానాలు ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు, బీహార్‌కి దక్కిన నిధులను చూసైనా తెలంగాణ ప్రజలు ఆలోచన చేయాలి. స్వీయ రాజకీయ అస్తిత్వమే తెలంగాణకు శ్రీరామ రక్ష అన్న విషయాన్ని అర్థం చేసుకోవాల్సిన అవసరముంది. ఎందుకు ప్రాంతీయ శక్తులను బలోపేతం చేసుకోవాలో మరోసారి ఈ బడ్జెట్ తెలియజేస్తోందన్నారు కేటీఆర్. బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఒక్క మాట కూడా పార్లమెంట్‌లో మాట్లాడలేదు. ఇదే గులాబీ కండువా కప్పుకున్న ఎంపీలు పార్లమెంట్‌లో గనుక ఉంటే కేంద్ర వ్యతిరేక వైఖరిని గట్టిగా వ్యతిరేకించే వాళ్ళు. 8 మంది ఎంపీలను ఇచ్చినా బీజేపీ ప్రభుత్వం గుడ్డు సున్నా నిధులు ఇచ్చినందుకు తెలంగాణ ప్రజలు తప్పకుండా బుద్ధి చెప్తారు. ఆంధ్రప్రదేశ్‌కు నిధులు ఎక్కువ ఇచ్చినందుకు మాకు ఏం బాధ లేదు. సోదర రాష్ట్రంగా వారికి వచ్చిన కేటాయింపులపైన, వారు బాగుండాలని కోరుకుంటున్నాం. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం పేరు చెప్పిన ప్రతిసారి ఎక్కడ కూడా తెలంగాణ ఆనే పదం ప్రస్తావించలేదు. రాజధాని అమరావతి కోసం, పోలవరంతో పాటు పారిశ్రామిక అభివృద్ధికి ప్రత్యేక నిధులు అందిస్తామని చెప్పారు. ఏపీ ఇండస్ట్రియల్ కారిడార్లకు ప్రత్యేక నిధులు ఇస్తామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన భారీ నిధుల పట్ల మాకు ఎలాంటి దుగ్ధలేదు.. సంతోషమే. కానీ ఆంధ్రప్రదేశ్, బీహార్‌కు మాత్రమే ఇచ్చి మిగిలిన 26 రాష్ట్రాలను చిన్న చూపు చూడడం నిజంగా బాధాకరం. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం పేరు చెప్పిన మీరు తెలంగాణ రాష్ట్ర డిమాండ్లను మాత్రం పట్టించుకోలేదు అని కేటీఆర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

## ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టే ఆచరణతో ముందుకు పోతున్నాం

-మొదటిపేజీ తరువాయి


ఇచ్చిన ఏ ఒక్క హామీని విస్మరించదని స్పష్టం చేశారు. ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టే ఆచరణతో ముందుకు పోతున్నామని అన్నారు. అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై స్పీకర్‌దే తుది నిర్ణయమని చెప్పారు. ప్రతిపక్షాలు ఇచ్చిన అంశాలపై స్పీకర్ పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటారని అన్నారు. లా అండ్ ఆర్డర్ , రుణమాఫీ, స్థానిక సంస్థలపై మాట్లాడే హక్కు బీఆర్ఎస్‌కు లేదని చెప్పారు. రైతు సమస్యలంటూ బీజేపీ మొసలి కన్నీరు కారుస్తోందని విమర్శించారు. తెలంగాణ అవసరాల దృష్ట్యా ఎక్కువ నిధులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరామని అన్నారు. తెలంగాణకు చట్ట ప్రకారం కేంద్రం నుంచి రావాల్సిన నిధులను సాధించటంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. నిధుల విషయంలో కేంద్రంపై పోరాటం చేస్తామని అన్నారు. విభజన చట్టానికి సంబంధించి ఏపీకి ఇచ్చిన ప్రాధాన్యత తెలంగాణకు కూడా ఇవ్వాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. తెలంగాణపై కేంద్రం చిన్న చూపు చూస్తోందని మండిపడ్డారు. రాష్ట్రానికి నిధుల విషయంలో కేంద్రంపై బీజేపీ నేతలు ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ప్రతిపక్షం అడిగిన ప్రతి అంశంపై చర్చిస్తామని అన్నారు. ప్రధాని నరేంద్రమోదీని సీఎంచ రేవంత్‌రెడ్డి కలిస్తే బీజేపీకి దగ్గర అయినట్టు కాదని తేల్చిచెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు కలిసినట్టు బీజేపీ, కాంగ్రెస్ కలవదని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

## వరదలతో అతలాకుతలం

**అదిలాబాద్ :** మంచిర్యాల జిల్లాలో గత రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు చెన్నూర్, కోటపల్లి, వేమనపల్లి మండలాల్లోని పలు గ్రామాలకు లోలెవల్ వంతెనలు నీట మునిగి పలు చోట్ల తాత్కాలిక వంతెనలు కొట్టుకుపోయి రాకపోకలు స్తంభించాయి. చెన్నూర్ మండలంలో భారీ వర్షాలకు అక్కేపల్లి వాగు ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో అక్కేపల్లి, శివలింగాపూర్ గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ప్రయాణించిన పరిస్థితి నెలకొంది. ప్రధాన రహదారి కావడంతో ప్రతీ యేటా వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. ప్రతీ యేటా వర్షా కాలంలో వాగు ఉప్పొంగడం జనం ఇబ్బంది పడటం కామన్ అయిపోయింది. వాగుపై వంతెన నిర్మించాలని ప్రజా ప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న ఫలితం లేకుండా పోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోటపల్లి మండలంలోని నక్కలపల్లి గ్రామం వద్ద గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు లోతు వాగు లో లెవల్ వంతెన కొట్టుకుపోయింది. దీంతో సుమారు ఆరు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. తాజాగా.. శనివారం లోతు వాగు వంతెన దాటే క్రమంలో ఓ ద్విచక్రవాహనదారుడు అదుపు తప్పి పడిపోయాడు. అక్కడే ఉన్న స్థానికులు ఆయనని రక్షించారు. భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్, రామగుండం సిపి శ్రీనివాస్ సూచించారు. అధికారులు సైతం అప్రమత్తంగా ఉండి అత్యవసర సమయాల్లో సహాయక చర్యలు అందించేలా సిద్ధంగా ఉండాలన్నారు.

# టేక్మాల్ అల్లాదుర్గం పాపన్నపేట్ మండలాలకు సాగునీరు అందించాలి






బడ్జెట్ లో రూ . 50 కోట్ల నిధులు కేటాయించాలి
రౌండ్ టేబుల్ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ నాయక్

**షణ్ముఖ వెలుగు టేక్మాల్ ప్రతినిధి జులై 23** సింగూర్ ప్రాజెక్ట్ నీటిని గుండు వాగుకు తరలించడం ద్వారా టేక్మాల్ అల్లా దుర్గం పాపన్న పేట్ మండలాలు సస్యశ్యామలం అవుతాయని ఈ బడ్జెట్ లో రూ . 50 కోట్ల నిధులు కేటాయించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ డిమాండ్ చేశారు. స్థానిక టెక్మాల్ మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సాగునీటి కోసం సింగూరు జలాలను గుండు వాగుకు తరలించాలనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం బొంత బాగయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శోభన్ మాట్లాడుతూ.. మెదక్ జిల్లాలో టేక్మాల్, అల్లాదుర్గం, పాపన్న పేట మండలాల్లోని 50 గ్రామాలకు సింగూర్ నీళ్లను గుండువాగు ద్వారా రైతాంగానికి సాగునీరు ఇవ్వాలని అన్నారు. ఈ సాగునీటి సమస్య పరిష్కారానికి బడ్జెట్లో రూ. 50 కోట్లు నిధులు కేటాయించాలని కోరారు. సింగూర్ నీళ్లను ఇప్పటికే సంగారెడ్డి జిల్లాలో ఆందోల్, పుల్కల్ మండలాలకు కాలువల ద్వారా చెరువులు నింపుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అనేక జిల్లాల్లో అనేక ప్రాంతాల్లో కాళేశ్వరం జలాల వాగుల ద్వారా కాలువల ద్వారా చెరువులు నింపుతున్నారు. మెదక్ జిల్లాలో ఇలాంటి అనుభవం కూడా ఉందన్నారు. మెదక్, కొల్చారం, ఘణపురం మండలాలలో నీ చెరువులు ఘణపురం ఆనకట్ట నీటి కొలువల ద్వారా చెరువులు నింపుతున్నారని అన్నారు. సింగూరు ప్రాజెక్ట్ నీళ్లను గుండు వాగు ద్వారా టేక్మాల్, అల్లాదుర్గం, పాపన్నపేట్ మండలాల్లో చెరువులు నింపడానికి నిధులు కేటాయించాలని 2016-17 సంవత్సరంలో రైతుల ఆందోళన ద్వారా నాటి ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోయామని అన్నారు. అప్పటి ఇరిగేషన్ మంత్రి నిధులు కేటాయించినట్లు ప్రకటించారు. అది నేటికీ ఆచరణ రూపంలో దాల్చలేదని అన్నారు. కావున 2024-25 బడ్జెట్లో సింగూరు ప్రాజెక్ట్ నీటిని గుండువాగుకు తరలించేందుకు నిధులు కేటాయించాలని అన్నారు. లేనిపక్షంలో రైతులను ఐక్యం చేసి ఉద్యమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే.మల్లేశం రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి.భాగయ్య నాయకులు బసవరాజు జే సంతోష్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అడ్డ గూడూరులో ఘనంగా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి జులై 23** అడ్డ గూడూరు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా భారీ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి బాణాసంచా కాల్చి ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అడ్డ గూడూరు కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు పూలపల్లి సోమిరెడ్డి, వల్లంబట్ల రవీందర్ నిమ్మనగోటి జోజి మంద రామచంద్రు గూడెపు పాండు మత్స్యాస్ రెడ్డి నాగుల పల్లి రమేష్, ముస్కు బిక్షం రెడ్డి మెడ బోయిన శ్రీను మహిళ నాయకురాలు పనుమటి దుర్గ రవీంద్ర చారి చిప్పలపల్లి పరశురాం రాచకొండ శ్రీను యూత్ చేడే మహేందర్ కప్పల రాజేష్ గూడెపు నాగరాజు చేడే అంబేద్కర్ మారి శెట్టి మల్లేష్ సూరారం నవీన్ పూలపల్లి రాజశేఖర్ రెడ్డి బండారి నవీన్ శ్రావణ్ గండెల రవి పరిగెల మహేష్ సమీర్ బండి మహేష్ జోగు మధు పయ్యావుల సాయి నిమ్మనగోటి భాను మందుల వెంకటేష్ శ్రీకాంత్ సోమశేఖర్ మహేష్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ కు మొండిచేయి

### బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి భాస్కర వెంకటరమణ

**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ ప్రతినిధి జులై 23** కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి మరోమారు మొండి చెయ్యి చూపింది మోడీ ప్రభుత్వం వికసిత్ భారత్ అని గప్పాలు కొట్టుకోవడమే తప్పా తమవి కావు అనుకున్న రాష్ట్రాలపై సవతితల్లి ప్రేమను కురిపించి యథాలాపంగా పక్కన పెట్టింది. వికసిత్ భారత్ ను కాస్తా విభజిత్ భారత్ గా మార్చి ఉత్తర భారతానికి ఎక్కువ నిధులను కేటాయిస్తూ దక్షిణ భారతదేశం ను మరో విధంగా చూస్తోంది. దక్షిణాదిలో ఆంధ్రప్రదేశ్ మినహా మిగతా రాష్ట్రాలకి మొండి చేయి చూపింది. ప్రత్యేకించి తెలంగాణ కు ఏ విధమైన భరోసా ను ఇవ్వలేదు. గత కేసీఆర్ సర్కార్ లా కాకుండా ప్రజా సంక్షేమం దృష్ట్యా కేంద్రానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పరంగా సహకరిస్తామని చెప్పినా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పై చిన్న చూపు చూపించింది. ఐటిఐఆర్ ఖాజిపేట్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ప్రస్తావించలేదు కేంద్ర బడ్జెట్ తో స్టాక్ మార్కెట్ ఒక్కసారిగా కుప్పకూలింది. ఆదాయపు పన్ను చెల్లింపుదారులకి మరోసారి శఠగోపం పెట్టింది. బీజేపీ ఎంపీలు ఇకనైనా మేల్కొని రాష్ట్రానికి న్యాయం జరిగేలా చేయాలి లేకుంటే ప్రజాగ్రహానికి గురికాక తప్పదు. రాష్ట్రంలోని బీజేపీ ఎంపీలు కేంద్ర మంత్రులు కేంద్రంతో కొట్లాడి నిధులను తీసుకుని వచ్చి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలి. మీకు సాధ్యం కాకుంటే ఆ బాధ్యత కాంగ్రెస్ తీసుకుంటుందని భాస్కర వెంకటరమణ తెలియజేశారు



## అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి

**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ ప్రతినిధి జులై 23** జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పునరావాస కేంద్రాలు అంబటి పల్లి జెడ్పీ హెచ్ ఎస్ ,పంకెన యుపిఎస్ పలిమెల పిఎస్ లో ప్రాథమిక చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు సకాల చికిత్స అందించాలని జిల్లా మెడికల్ అధికారి డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలను ప్రసవానికి దగ్గరగా ఉన్న వారిని మహాదేవ పూర్ ఆసుపత్రి మరియు భూపాలపల్లి ఆసుపత్రి కు పంపించాలని ఆదేశించారు. అలాగే సీజనల్ వ్యాధులు రాకుండా ఆశా లను మరియు ఆరోగ్య కార్యకర్త లను విధిగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలానీ మంగళవారం మరియు శుక్రవారం డ్రై డే పాటించాలని ఈ తనిఖీల్లో వైద్యాధికారులు డాక్టర్ మౌనిక డాక్టర్ జగదీష్ డాక్టర్ విజయ్ డాక్టర్.రఘురాం ఎంపీహెచ్వో ఎ మురళీధర్ రెడ్డి నర్సింగ్ ఆఫీసర్ స్వప్న కె.మరియ సుధాకర్ టి నిర్మల మేరీ సూపర్వైజర్ మసూక్ ఆలీ హెచ్ ఏ సత్యనారాయణ ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు



## ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యపై గొంగిడి సునీత వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఖండన




**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జూలై 23** ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పై గొంగిడి సునీత చేసిన అనుచిత వ్యాఖ్యలపై యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆలేరు పట్టణ కాంగ్రెస్ నాయకులు మంగళవారం తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆలేరు పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఎజాస్ మాట్లాడుతూ కరోనా సమయంలో నాడు బీర్ల ఐలయ్య అధికారంలో లేకున్నా బీర్ల ఫౌండేషన్ తో ప్రతి గడపకు వెళ్లి నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన ఘనత ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కే దక్కిందని కొనియాడారు. యాదగిరిగుట్ట కొండపైకి ఆటోలను అనుమతి కల్పించి కార్మికులను ఆదుకోవడం జరిగిందని గుర్తు చేశారు. బిఆర్ఎస్ పాలనలో ఆలేరు అండర్ పాస్ ను నిర్లక్ష్యం చేస్తే కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చొరవతో అండర్ పాస్ పనులు వేగవంతానికి రూపు దాల్చుకుందన్నారు. ప్రజలలో ఉనికి కోల్పోతున్నామనే అసూయతో ఎమ్మెల్యే ఐలయ్య పై సునీత అనుచిత వ్యాఖ్యలకు పాల్పడుతుందని మండిపడ్డారు. ఇప్పటికైనా అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆలేరు మండల అధ్యక్షుడు కొంద్రాజు వెంకటేశ్వరరాజు జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ తాజా మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నీలం వెంకటస్వామి సింగిల్ విండో డైరెక్టర్ కట్టెగొమ్ముల సాగర్ రెడ్డి తాజా మాజీ ఎంపీటీసీ ఆరె ప్రశాంత్ ఎగ్గిడి శ్రీశైలం ఎమ్మెస్ విజయ్ కుమార్ వల్లెపు ఉప్పలయ్య పోరల్ల సతీష్ మల్లెల శ్రీకాంత్ అంగిడి ఆంజనేయులు దడిగె అనిల్ చిన్నం రాజు భార్గవ్ రామస్వామి జహంగీర్ విక్రమ్ శ్రావణ్ బీజన భాస్కర్ మెరుగు శ్రీధర్ రాపోలు ప్రకాష్ రామస్వామి కొన్నే మల్లేష్ అఖిల్ కిరణ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఎంఎస్‌లో కార్మికుడే నాయకుడు

చిరిగి శ్రీనివాస్




**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జూలై 23** భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) 70వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆ సంఘ్ నాయకులు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు లో మంగళవారం భారీగా బైక్ ర్యాలీ తో పాటు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేసి ఘనంగా ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎంఎస్ నాయకుడు చిరిగె శ్రీనివాస్ మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా కార్మికుడే నాయకుడిగా ఉండటమనేది కేవలం బిఎంఎస్ లోనే సాధ్యమన్నారు. దేశభక్తితో జాతీయ భావనలకు అనుగుణంగా సంఘ్ పనిచేస్తుందని చెప్పారు. త్యాగ్ తపస్ ఔర్ బలిదాన్ అనే సిద్ధాంతంతో మానవీయత చాటడం గర్వకారణమన్నారు. 1955 జూలై 23న మధ్యప్రదేశ్ లోని భూపాల్ లో సంస్థకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. కార్మిక క్షేత్రంలో నిర్విరామంగా పనిచేస్తూ నేటికీ నెంబర్ వన్ సంస్థగా గుర్తింపు తెచ్చుకుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పళ్ళ జోగి రెడ్డి ఎస్ జలంధర్ అలెక్ జెండర్ నాగేందర్ రెడ్డి పి శ్రీనివాస్ రెడ్డి డివి రెడ్డి జి పోచయ్య బి సుధాకర్ జి పాండు కే జ్యోతి శశికళ సరిత లక్ష్మి విజయ నర్మద తదితరులు పాల్గొన్నారు.

## పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ప్రమీల ఆర్ సీత



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జూలై 23** ప్రగతిశీల మహిళా సంఘం(పీఓడబ్ల్యూ) యాదాద్రి భువనగిరి జిల్లా నూతన అధ్యక్షులుగా యాదగిరిగుట్ట మండలం చిన్న గౌరాయపల్లి గ్రామానికి చెందిన కొంగర ప్రమీల ప్రధాన కార్యదర్శిగా ఆలేరు మండలం మందనపల్లి గ్రామానికి చెందిన ఆర్ సీత లు మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటు జిల్లా ఉపాధ్యక్షులుగా పద్మ శశిరేఖ చిరబోయిన భద్రమ్మ, సహాయ కార్యదర్శులుగా తమ్మడి మాధవి సుంకె సుగుణమ్మ కోశాధికారిగా బర్మ సుజాత జిల్లా కార్యవర్గ సభ్యులుగా తమ్మడి ఉమా మహేశ్వరీ గడ్డం పద్మ చిరబోయిన లక్ష్మి గుదే సత్తెమ్మ పాకాల సరిత బేజాడి వినోద కొమ్మిడి లత లు ఎన్నికయ్యారు.

## త్వరలో 1500 మంది టీచర్లకు పదోన్నతులు ?

**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో హైదరాబాదు జులై 23** తెలంగాణలో మిగిలిన ఉపాధ్యాయ పోస్టులను కూడా పదోన్నతులతో భర్తీ చేయాలని రేవంత్ సర్కారు భావిస్తోంది. ఖాళీ లకు సంబంధించి జిల్లాలు సబ్జెక్టుల వారీగా జాబితాను రూపొందించమని డీఈవో లను విద్యాశాఖ అధికారులు ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 1500 ఖాళీలు ఉన్నట్లు అంచనా వారందరికీ ప్రమోషన్ లు వస్తాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. కాగా ఇటీవల 19వేల మంది టీచర్లకు సర్కార్ పదోన్నతులు కల్పించింది.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com